వర్షం కురుస్తోంది.

ఏ అర్థరాత్రి మొదలయిందో, తెల్లవారేసరికి పడక గది కిటికీ అద్దాల వెంట కారుతున్న ధారల రూపంలో దర్శన మిచ్చింది. చిరాకేసింది నాకు. చలిచలిగా అనిపించే వర్షపు వాతావరణం, దాని వెంట శరీరంలో ప్రవేశించే సోమరితనం అంటే నాకు నచ్చదు.

మంచం దిగి కిటికీ తలుపులు తీసి బయటికి చూశాను. అప్పటికి తెలిసింది వర్షపు జోరు. బయట తోటలో, మొక్కల పాదుల్లో బురద నీళ్ళు నిండి ప్రవహిస్తున్నాయి. అప్పుడే పడక వెచ్చదనాన్నుంచి దూరంగా వచ్చానేమో, ముఖాన పడుతున్న వర్షపు తుంపరలు తట్టుకో లేక కిటికీ మూసివేయక తప్పింది కాదు.

ఇప్పుడప్పుడే వర్షం తగ్గేలా లేదు. కాబట్టి మార్నింగ్ వాక్‌కి వెళ్ళే అవకాశం లేదు.

గరుకుగా తగులుతున్న గడ్డాన్ని తడుము కుంటూ- ఆవేళ ఆఫీస్‌లో ఎంగేజ్‌మెంట్లు, చూడాల్సిన పనులు గుర్తు చేసుకున్నాను. మనసులోనే ఒక టయిం టేబిల్ తయారు చేసుకున్నాను.

ముఖం కడుక్కుందామని బాత్ రూంకి వెళ్ళబోతూ, పిల్లలు పడుకునే గదిలోకి తొంగి చూశాను. ఆశ్చర్యం! వాళ్ళు ముగ్గురూ ఇంకా వెచ్చగా దుప్పట్లు కప్పుకుని నిద్రలో ఉన్నారు. టయిం చూసుకున్నాను. అసలింతకూ గమనించనే లేదు- నేను. అప్పుడే ఏడు గంట లయింది!

ఎనిమిదింటికి స్కూల్‌కి వెళ్ళాల్సిన పిల్లలు ఇంకా నిద్రలు పోవటమేమిటి!

"మల్లికా, ఓయ్ మల్లికా!" అని పిలుస్తూ లోపలికి వెళ్ళాను.

"బెడ్ కాఫీయేనా! ఇదిగో వచ్చే" అంటూ కాఫీ తీసుకుని, వంటగదిలోంచి బయటి కొచ్చింది మల్లిక.

ఇంకా స్నానం అదీ చేసినట్లు లేదు. రాత్రి కట్టుకున్న నలిగిన చీర, చెదిరిన జుట్టుతోటే ఉందింకా.

"అదేం? వంట నువ్ చేస్తున్నావ్?" నాయర్ రాలేదా?"

"ఉహూ. తెల్లారేసరికే వర్షం వస్తోందిగా. ఆలస్యంగా వస్తాడేమో!"

"వర్షం వస్తే మాత్రం ఆలస్యంగా రావాలా? వాడికసలు భయం లేకుండా పోతోంది. నీకసలు బుద్ధిలేదు. పనివాళ్ళను కంట్రోలు చెయ్యటం తెలీదు" అంటూ విసుగ్గా కాఫీ కప్పు అందుకున్నాను.

చక్కెర కొద్దిగా ఎక్కువయినా కాఫీ బాగుంది. ఒక్కొక్క గుక్కే సిప్ చేస్తుంటే, కొంచెం కొంచెంగా శరీరంలోకి వేడి ప్రవహించినట్లుగా ఉంది.

"గంట ఏడయినా, ఇంకా నిద్రపోతు న్నారేమిటి పిల్లలు? స్కూల్‌కెట్లా తయారవుతారు!"

"స్కూలుకా? ఇంత వర్షంలో ఎలా వెళతారండీ!"

"వర్షం వచ్చిందని స్కూలు మానేస్తారా? ఇదేమన్నా మన బండ మీద పల్లె అనుకున్నావా? ఎవరయినా వింటే నవ్వి పోతారు నీ మాటలకు."

"అది కాదండీ. పొద్దున్నే వాతావరణ సూచనలు చదివా పేపర్లో. రేడియోలో కూడా చెప్పారు. బంగాళాఖాతంలో వాయుగుండం మూలంగా వస్తోందిట వర్షం.

# వర్షం



'వింధ్యవాసిని'

ఇంకా ఉధృతం అయి తుఫానుకు దారి తీస్తుందట."

"ఇదుగో మల్లికా. ఇట్లాంటివన్నీ పూర్తిగా నమ్మేసి మన పనులు మనం మానుకోవటం సరికాదు. ఇంతింత పెద్ద కాన్వెంట్‌లకి వర్షం కోసం సెలవులివ్వరు. నువ్వెళ్ళి వాళ్ళను లేపి తయారుచేయి. వానలో తడవకుండా కావలిస్తే నేను కార్లో దిగబెట్తాను. సరేనా?" అంటూ ఊదరగొట్టి మల్లికను తరిమేశాను అక్కణ్ణించి.

గంట ఎనిమిదయేసరికి పిల్లలు ముగ్గురు యూనిఫారాలు, వాటి మీద స్వెట్టర్లు, పుస్తకాల సంచులు, టిఫిన్ కేరియర్లతో తయారు అయారు.

నాది గడ్డం గీసుకోవడం. స్నానం అయాయి. "వీళ్ళని వదిలేసి వచ్చి టిఫిన్ తింటానులే" అని డ్రస్ చేసుకున్నాను.

మేం నలుగురము, మా వెనకాల మల్లికా వరసగా వరండాలో వర్షాన్ని చూస్తూ నిలుచున్నాము. ఏడింటికి నేను చూసినప్పటిలాగే పడుతోంది. హెచ్చు అవలేదు. తగ్గనూలేదు. గారేజి వరకూ వెళ్ళేలోపల పూర్తిగా తడిసిపోతానేమో. అని "గొడుగు తీసుకురా" అని పురమాయించాను మల్లికకు.

వెళ్ళకుండా. "ఏవండీ. ఇంత వర్షంలో ఏం స్కూలండీ! మీరు విడిచొస్తారు. సరే తర్వాత వాళ్ళు ఏ వరండాల్లోనో వర్షంలో తడిసి. న్యుమోనియా వస్తే మనమే వేగాలి కదా ?........"

నాకు కోపం వస్తోందని గ్రహించిందిలా వుంది, మాట మధ్యలో ఆపేసింది.

సరిగ్గా అప్పుడు మా పెద్దవాడు రఘు బుర్ర పని చేసింది. "పోనీ. స్కూల్‌కి ఫోన్ చేస్తేనో........"

అన్నదే చాలన్నట్లు. మరుక్షణమే లోపలికి పరిగెత్తింది మల్లిక. నేను మళ్ళీ సీరియస్‌గా వర్షాన్ని చూస్తూ నిలుచున్నాను.

'వెధవ వర్షం ఎవరికీ అడ్డం లేకుండా. రాత్రిళ్ళు మాత్రమే రాకూడదూ!" అని తిట్టుకుంటూ.

హుషారుగా నవ్వుతూ బయటికొచ్చింది మల్లిక. "ఏమన్నారు?" అన్నాను కనుబొమ్మలు ఎగరేస్తూ.

"ఇంత వర్షంలో. 'స్కూలు వుంటుందా' అని అడుగుతున్న దెవరా అని ఆశ్చర్యపడిపోయారు. అవతల ఫోన్ ఎత్తిన సిస్టరు." అని నాకు జవాబిచ్చి. "పదండర్రా. బట్టలు మార్చేసుకుందురూ" అని పిల్లల్ని లోపలికి తీసికెళ్ళింది మల్లిక.

"ఏం స్కూళ్ళో. వర్షం వచ్చిందని సెలవా? మళ్ళీ ఇంతింత లేసి డొనేషన్లు. ఫీజులూ పుచ్చుకుంటారు. చెప్పే చదువుల తీరు ఇలా వుంటుంది" అని నాలో నేనే గొణుక్కుంటూ వెళ్ళి న్యూస్ పేపర్ పుచ్చుకుని కూర్చున్నాను.

పిల్లలు ముగ్గురు. రెండో ట్రిప్పు టిఫిన్లు సేవిస్తున్నారు. పి. ఏ. వి. ముఖ్యమయిన ఉత్తరాలు కొన్ని తీసుకుని ఉదయం ఏడున్నరకి ఇంటి దగ్గరికి రమ్మన్నాను. వర్షం వచ్చింది కదా. లేటయిందని. నేరుగా ఆఫీసుకే తగలడతాడేమో ఇంతదాకా పత్తా లేడు కాస్తీ.

"ఏమిటో! ఉద్యోగుల్లో అనేమిటి. అసలు చాలా మంది మనుషుల్లో 'డ్యూటీ కాన్షియస్‌నెస్' అనేది లేకుండా పోతోంది. ఏ చిన్న సాకు దొరికినా తప్పించుకుందుకు తయారు. ఇందుకే ఈ దేశం ఇలా వుంది' అని బాధపడిపోయాను.

అలవాటుగా పేపరు మొదటి నుంచీ. చివరి దాకా చదివాను. మా కంపెనీకి అవసరం అయిన వివరాలు గల కొన్ని అడ్వర్టయిజ్‌మెంట్లు నోట్ చేసుకున్నాను. ఆఫీస్‌కు వెళ్ళాక పి.ఏ.కి చెప్పి. అవి తీసి ఫైల్ చేయించాలి అనుకుంటూ.

హాల్లో ఫోన్ మోగుతోంది. ఇంట్లో అంతా ఎవరి పనుల్లో వాళ్ళు మునిగిపోయారేమో. ఫోన్ తీసే నాథుడు లేడు.

నేనే లేచి వెళ్ళాను. మాట్లాడుతున్నది ఆఫీస్ సూపరెన్టెంటు సులేమాన్. జ్వరం వచ్చిందిట. ఆఫీసుకు రానంటున్నాడు. మాటలయితే మరి జ్వరం వచ్చిన వాడిలా లేవు. దొంగ ఎత్తులు అన్నీ ............ వర్షంలో రాలేక జ్వరం అంటున్నాడు. "సర్లే" అని విసురుగా ఫోన్ పెట్టేశాను.

స్నానం చేసి ఫ్రెష్‌గా తయారయినట్లుంది మల్లిక. "ఏమండీ. టిఫిన్ తీసుకుంటారా?" అంటూ వచ్చింది.

"ఏమిటి చేశావ్?"

"పెసరట్. ఉప్మా"

"నువ్వే చేశావా? ఆ వెధవ రానేలేదు కదూ?"

"ఊహూ."

ఒకసారి వరండాలోకి వెళ్ళి బయట పరిస్థితి ఎలా వుందో చూడబోయాను. వర్షం జోరు హెచ్చింది. కార్ గేరేజి రూఫ్ మీద పడుతున్న నీళ్ళ శబ్దం ఇంట్లోకి వినిపిస్తోంది స్పష్టంగా. 'పాడు వర్షం. చీదరగా వుంది' అని గొణుక్కున్నాను మళ్ళీ.

'ఇంట్లో శబ్దాలేం వినిపించటం లేదే. ఏం చేస్తున్నారీ పిడుగులు ముగ్గురూ' అనుకుంటూ లోపలికి వెళ్ళాను.

చిన్న బాబ్జీ హాల్లో కిటికీ ఎక్కి. ఓపిగ్గా వర్షాన్ని చూస్తూ నిలుచుని ఉన్నాడు. ఈ క్షణంలో గనుక వాణ్ణి. "బాబ్జీ. వెళ్ళి వర్షంలో ఆడుకోరా నాన్నా" అని పంపితే. రెక్కలొచ్చినట్లు ఎగిరిపోతాడేమో !

అమ్మాయి రోజా మంచం మీద పడుకుని కామిక్స్ చదువుకుంటోంది. జ్యేష్ఠుడు రఘు టేబిల్ మీద చెస్‌బోర్డ్ పెట్టుకుని సీరియస్‌గా ఎత్తులు వేసుకుంటున్నాడు. పక్కనే కోరి కొనుక్కున్న ఆసుద్ర చదరంగం పుస్తకం ఉంది. వీడికి మధ్య ఇదో పిచ్చి పట్టుకుంది.

పెసరట్లు రుచిగా. బాగున్నాయి. కానీ ఉప్మా సరిగ్గా కుదర్లేదు. నాయర్ ఉప్మానే బావుంటుందని నేను పైకి చెప్పలేదు.

తినేసి. చేతులు నాప్‌కిన్‌కి తుడుచుకుంటున్నాను. మల్లిక కోట్ తీసుకుని వచ్చింది. కోటు వేసుకొని టై సరిగ్గా ఉందో. లేదో చూసుకుంటున్నాను అద్దంలో.

వెనకాల వచ్చి నిలుచుంది మల్లిక.

"వర్షం జోరు ఎక్కువయిందండీ"

"అవును."

"ఇంత వర్షంలో ఆఫీస్‌కు వెళ్ళాలా?

## ఆకలి

పిక్కరు బొడ్డుకిందికి జారిపోయి
పీలికలై వ్రేలాడుతోంది
రాగిరంగు జుట్టు పీచులాగా రేగి
ఎగురుతోంది చిందరవందరగా
హోరుగాలిలో
దించుకుపోయిన డొక్కలలో
శిల్పి చెక్కినట్లుగా వున్న బొమికెలు
లెక్కపెట్టవచ్చు వేళ్ళతో
దీనమైన చూపులతో రెప్పలను
ఆత్రంగా విప్పుకుంటున్న గుడ్లకు
అగుపిస్తున్నది అన్నంపళ్ళెంలాగా
ఆకాశం
అలముటించే పొట్టలో
కారుచిచ్చు రగిలే అరణ్యంలో
క్రూరమృగాల భీకర రావాలు
మనిషిని ఏడ్పించే మొదటి అనుభూతి
నేనే
మైకంలోకి జారిపోయే చివరి తపన
నేనే
మీ ఎదుట నిలిచిన వికృత ప్రతిమ నేనే

—అమరేంద్ర

స్టాఫ్ ఎవరయినా వస్తారా అసలు?"

ఒళ్ళు మండింది నాకు. "ఆఫీసను కున్నావా? మజాకా అనుకున్నావా. ఏమిటా అడగటం? వర్షం వచ్చిందని ఆఫీసుకు వెళ్ళొద్దా? ఒక్కరోజు ఆఫీసుకు వెళ్ళకపోతే ఎన్ని పనులు ఆగిపోతాయో. దానివల్ల ఎంత నష్టమో నీకేమయినా తెలుసా?" అనేసి. విసురుగా బూట్లు శబ్దం చేసుకుంటూ. కోపంలో గొడుగు కూడా మరిచి పోయి. గేరేజి కేసి వర్షంలో పరిగెత్తాను.

కారు గేటు వరకూ తీసుకువెళుతూ ఇంటి వయిపు చూశాను. మల్లిక వరండాలో నిలుచుని దిగులుగా చూస్తోంది. "పిచ్చిది" అనుకుంటూ కారు ముందుకు పోనిచ్చాను.

వర్షంవల్ల రోడ్లన్నీ బురదగా. రొచ్చుగా ఉన్నాయి. ట్రాఫిక్ అయితే హెచ్చుగా లేదుకానీ వర్షపు జోరుకు వైపర్స్ పని చేస్తున్నా ప్రయోజనంలేక. కారు వేగంగా పోనివ్వటానికి వీలులేదు. మామూలుగానే నేను కారు నడపటంలో చాలా జాగ్రత్తగా ఉంటాను. వేగంగా వెళ్ళాలన్న క్రేజ్ లేదు నాకు.

ఆఫీస్ చేరుకోవటానికి అరగంటపట్టింది. మామూలుగా అయితే ఇరవయి నిముషాల్లో వెళ్ళేవాణ్ణి.

ఆఫీస్ వరండాలో కూర్చుని తూగుతూ ఉన్న వాచ్‌మన్ నా కారు చూసి తలుపు తెరిచాడు. అంటే టయిం తొమ్మిదిన్నర అయినా ఇంకా ఒక్క పిట్ట కూడా ఆఫీస్‌కి రాలేదన్న మాట. మామూలుగా అయితే తొమ్మిదింటికంతా అందరూ ఆఫీసులో వుంటారు. ఇవాళ అంతా లేట్‌గా తగలడతారేమో? ఏమో. అసలు సగం మంది అయినా ఆఫీస్‌కు వస్తారా? అసలు రాకపోవటం కన్నా. లేట్‌గా వచ్చినా నయమే.

నా గది తాళం తీసుకుని వెళ్ళి టేబిల్ ముందర కూర్చున్నాను. పి. ఏ. రమేష్ అయినా రాలేడే అనుకుంటూ వుండగానే వచ్చాడు. రెయిన్‌కోట్ వేసుకొచ్చాడు కాబోలు బట్టలేమీ తడిసినట్లు లేవు.

"ఎట్లా వచ్చావ్?" అనడిగాను.

"ఫ్రెండ్ ఒకరు స్కూటర్‌పై లిఫ్ట్ ఇచ్చారు సర్. ఇంటికి ఫోన్ చేస్తే. మీరు వెళ్ళిపోయారన్నారు. నేరుగా ఆఫీస్‌కే వచ్చాను" అంటూ చేతిలో ఉన్న ఫైళ్ళు ముందర ఉంచాడు.

"మెయిన్ ఆఫీసుకి వెళ్ళాల్సిన లెటర్లన్నీ కరెక్ట్‌గా ఉన్నాయో. లేదో చూశావా?"

"చూశాను సర్. అన్నీ దగ్గరుండి టైప్ చేయించాను".

"గుడ్" అని అయిదు నిముషాల్లో అన్నీ సంతకాలు చేసి ఇచ్చేశాను.

సూపరెన్నెంటు వస్తే చెప్పాల్సిన విషయాలున్నాయి. టైం చూసుకున్నాను పదింటికి అయిదు నిముషాలుంది. అప్పుడు గుర్తొచ్చింది. సులేమాన్ ఇవాళ రానని ఫోన్ చేసిన విషయం.

'ఓ' అనుకుని రమేష్‌ని పిలిచి. "రానిపూర్ ఫర్టిలైజర్స్ అకౌంట్స్ ఫైల్ ఎక్కడుందో చూసి తీసుకురావోయ్" అన్నాను.

వెయిట్ చేస్తూ కూర్చున్నాను. ఎంగేజ్‌మెంట్స్ బుక్‌లో చూస్తే ఈ వేళ చేయాల్సిన ఫోన్‌కాల్స్ రెండు గుర్తొచ్చాయి. ఫోన్ దగ్గరికి లాక్కుని ఆ పని ముగించాను.

రమేష్ వస్తున్న సూచనలేమీ లేవు. లేచి గది దాటి అవతలికి వెళ్ళాను. "ఏమిటీ దొరకలేదా?" అంటూ.

ఇంకా ఖాళీగానే వుంది ఆఫీసు.

"నారాయణ సీట్‌లో వుండాలి సర్ ఆ ఫైలు. కనిపించటం లేదు. ఎక్కడ పెట్టేడో" అన్నాడు రమేష్.

ఉండాల్సిన చోట ఫైలు కనిపించలేదంటే దాన్ని వెతకటం ఎంత కష్టమో నాకు తెలుసు.

మాట్లాడకుండా నా గదిలోకి నడిచాను. పదిన్నరకి రానిపూర్ కంపెనీ లోకల్ బ్రాంచ్ మేనేజర్‌తో ఎన్‌గేజ్‌మెంటు ఉంది. ఆ వ్యక్తి వచ్చే లోపల ఎకౌంట్స్ ఫైల్ చూద్దామనుకున్నాను. పోనీ అనుకుని. దానికి సంబంధించిన వివరాలు గుర్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తూ కూర్చున్నాను.

పదిన్నరదాటి మరో ఇరవయి నిముషాలు అయింది. అయినా రావలసిన వ్యక్తి రాలేదు. లేచి నా గదికున్న ఒకే కిటికీ దగ్గరకు వెళ్ళి నిలుచున్నాను. వర్షానికి ఉరుముల తోడయి శబ్దం. జోరు హెచ్చింది. ఆకాశానికి చిల్లులు పడినట్లు కురుస్తున్నది వర్షం.

ఇవాల్టికి ఎంగేజ్‌మెంట్ కాన్సిల్ అయినట్లే. మధ్యాహ్నానికయినా కాస్త తెరిపి ఇస్తే బావుణ్ణు వర్షం. రెండున్నరకి వీనస్ ఎక్స్‌పోర్ట్స్ అసిస్టెంట్ మానేజర్ రావలసి ఉంది. మాట్లాడవలసినవి చాలా ముఖ్యమయిన విషయాలు.

మళ్ళీ పిలిచాను రమేష్‌ని; "చూడు. సులేమాన్ సీట్‌లో "సెంచరీ" వాళ్ళకోసం తయారుచేస్తున్న ప్రపోజల్ పేపర్లుంటాయి. తీసుకురా"

అర నిముషంలో తిరిగొచ్చాడు రమేష్. "ఆయన డ్రాయర్లన్నీ తాళం వేసుకుని వెళ్ళారు సర్. పైన ఫైళ్ళేమీ లేవు."


"సరే. నువ్వెళ్ళు" అన్నాను.

దానితర్వాత బడేకా పేపర్ మిల్స్ ఫైలు. అది అయాక సవేరా హోటల్స్ ఫోల్డర్. తర్వాత మంజూషా ఎలక్ట్రికల్స్ అకౌంట్స్- ఇట్లా ఏది అడిగినా రమేష్‌కి దొరకలేదు.

"ఈ ఆఫీసులో అసలు ఏమయినా ఒక ఆర్డర్ అంటూ ఏడ్చిందా. లేదా?" అని రమేష్ మీద ఎగిరాను. అయినా అతనొక్కడు ఏం చేస్తాడు? ఈ వర్షంలో నేనొక్కణ్ణీ ఎందుకొచ్చాన్రా భగవంతుడా అన్నట్లుగా ఉంది రమేష్ ముఖం.

నిముష నిముషానికీ వర్షంమీద. దాని వల్ల ఆఫీసుకు రాని స్టాఫ్ మీదా కోపం పెరిగిపోతోంది నాకు.

ఇంతలో ఫోన్ శబ్దం. రిసీవర్ తీసి "హలో" అన్నాను అన్యమనస్కంగానే. వీనస్ ఎక్స్‌పోర్ట్స్ అసిస్టెంట్ మానేజర్ ఇంటినుంచి మాట్లాడుతున్నాడు. "అయామ్



# సమాచారమ్

## శ్రీశ్రీ జయంతి

రాయగడలోని "ప్రగతి" సాహితీ సంస్కృతీ సంస్థ ఇటీవల మహాకవి శ్రీశ్రీ జయంత్యుత్సవాన్ని స్థానిక బి. ఇడి. కాలేజీ ఆవరణలో జరుపుకుంది.

సన్యాసిరావు అధ్యక్షతనసాగిన ఈ సమావేశంలో స్థానిక కాలేజీ లెక్చరర్ ఎల్లెస్సెన్ శర్మ, సంస్థ కార్యదర్శి వంగపండు అశోక్ కుమార్, జ్యోత్స్న, జి. ఆరెన్‌లు శ్రీశ్రీ సాహిత్యం గురించి ప్రసంగించారు.

పోలాప్రగడ సూర్యనారాయణ శ్రీశ్రీ పాటల్ని పాడి వినిపించగా, జ్యోత్స్న, అశోక్, రామినాయుడు, సీతారామరాజు తమ కవితల్ని చదివి వినిపించారు.


ఈ సందర్భంగా "ప్రగతి" స్థానిక రామకృష్ణా కళామందిర్‌లో శ్రీశ్రీపాటలకు ప్రాధాన్యతనిస్తూ "పాటల పోటీని" నిర్వహించి విజేతలకు బహుమతుల్ని కూడా అందజేసింది.

## నాటక పోటీలు

ఆంధ్రనాటక కళా పరిషత్తు 29వ వార్షిక మహాసభలను పాలకొల్లులో మే నెల చివరి వారంలో జరపడానికి నిర్ణయిస్తూ ఆ సందర్భంగా నాటక, నాటిక పోటీలు నిర్వహించాలని సంకల్పించారు. నాటకం ఉత్తమ ప్రదర్శనకు రూ. 1500/లు. ద్వితీయ ఉత్తమప్రదర్శనకు రూ.1000/లు నాటిక ఉత్తమ ప్రదర్శనకు రూ.1000/లు ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకురూ.750/–లు ఉత్తమ నాటక రచనకు రూ. 1000/–లు. ఉత్తమ నాటిక రచనకు రూ.500/లు ఎన్నికయిన ప్రతి నాటకానికి రూ1000/లు నాటికకు రూ 500/–లు ఇవ్వడానికి నిర్ణయించినట్టు సంస్థ కార్యదర్శి తెలిపారు.

దరఖాస్తు ఫారాలు చేరవలసిన ఆఖరు తేదీ 15–3 1984.

దరఖాస్తులకు.నిబంధనావళికి'కార్యదర్శి' ఆంధ్రనాటక కళాపరిషత్తు. కేరాఫ్ : శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయము. గాంధీనగరం. విజయవాడ - 500 003. చిరునామాకు వ్రాయవలసి వుంటుంది.



సారీ శేఖరంగారూ. ఇవేళ మధ్యాహ్నం రాలేను. ఎల్లుండి ఉదయం పదకొండింటికి ఫ్రీయేనా?"

'ఏడ్చినట్లుంది' అనుకుని. "ఊఁ" అన్నాను.

"అయితే ఇంకేం ఎంగేజ్‌మెంట్ ఫిక్స్ చేసుకుందాం. థాంక్ యూ వెరీమచ్" టయిం చూసుకున్నాను. పన్నెండుకి పదినిముషాలుంది. ఇంకా ఇట్లా ఆఫీస్‌లో జపం చేస్తూ కూచుంటే పిచ్చెక్కుతుందేమో అనిపించింది.

మళ్ళీ ఫోన్ రింగవుతోంది.

ఈసారి చేసింది మల్లిక. "నాయర్, రాముడు ఇద్దరూ రాలేదండీ కేరియర్ పంపేందుకు. మీరే వస్తారా భోజనానికి?" అంటోంది.

"ఇదుగో, ఇప్పుడే బయలుదేరుతున్నా" అని లేచి నిలుచున్నాను.

"రమేష్. నే వెళుతున్నా. నాతో వస్తే నేతాజీ సర్కిల్ దగ్గర డ్రాప్ చేస్తాను. అక్కడికి దగ్గరేగా ఇల్లు?" అంటూ బయటికి నడిచాను.

వర్షం ఒకేతీరున కురుస్తోంది. ఆకాశానికి పట్టిన మబ్బులవల్ల సాయంత్రం ఆరున్నర అయిందేమో అన్నట్లుంది.

'ఒక వర్కింగ్‌డే వ్యర్థం అయింద' అనుకుంటూ కారు గారేజిలో పుంచేసి, లోపలికి నడిచాను. ఈసారి పూర్తిగా తడిసిపోయాను. బట్టలు మార్చుకుంటోంటె అవతల హాల్లోంచి గుసగుసలు వినిపించాయి

"కారు లోపల పెట్టేశారే. మళ్ళీ వెళ్ళరేమో ఆఫీస్‌కి" రోజా ఆశ్చర్యం.

"ఏముందీ. ఆఫీసుకి ఈయన, ఆ పి. ఏ. తప్ప మరో మానవుడు వచ్చుండడు. ఇద్దరూ ఎంత సేపు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటారు మరి. అందుకే...." నేను లుంగీ కట్టుకుని గది గడప దాటే సరికి గుసగుసలు ఆగిపోయాయి. నేను అంతా విన్నానని వాళ్ళకి తెలీదు. చిత్రంగా నాకు వాళ్ళ మాటలకి కోపం రాలేదు.

భోజనం చేసి కాస్సేపు పడుకుందామని నడుం వాల్చాను. అయినా అలవాటే లేనిది మధ్యాహ్నం పూట నిద్రేం వస్తుంది? మామూలుగా ఆదివారం అయినా ఏదో ఒక పనిమీద బయటికి వెళ్ళటమో ఆఫీసులో గడపటమో జరుగుతుంది. ఇలా చేతులు ముడుచుకుని ఇంట్లో కూచోవటం ఎప్పుడూ ఉండదు.

"మల్లికా ఏం చేస్తున్నావ్?" అని పిలిచాను, కబుర్లేమయినా చెబుతుందేమోనని.

"నిశ్శబ్దంగా ఉందే. పిల్లలేం చేస్తున్నారోయ్?"

"మీరు నిద్రపోతున్నారని, దూరంగా గెస్టురూంలో కారమ్స్ ఆడుతున్నారు. ఆ రఘుగాడు వేసే జోకులకి పొట్ట చెక్కలవుతోందనుకోండి."ఆమెపెదాలమీద నవ్వులు. మాటలు అన్నీ గమనించి. "అయితే హాలీడేని బాగా ఎంజాయ్ చేస్తున్నారన్నమాట" అనుకున్నాను.

అమ్మ వెనకాల తోకలాగా, పిల్లి అడుగుల్లాగా శబ్దం లేకుండా నడిచి వచ్చాడు బాబ్జీ.

"డాడీ, నువ్ నిద్రపోలేదా?" అంటూ ఒళ్ళో ఎక్కి కూర్చున్నాడు. ఇక్కడి మాటలు వినిపించాయి కాబోలు, మిగతా ఇద్దరూ వచ్చేశారు.

"రండి డాడీ.మీరిట్లా ఫ్రీగా ఉండటమే రేర్. కారమ్స్ ఆడదాం" అని చెయ్యి పట్టుకుంది రోజా.

"చేసేది మాత్రమేవుందిలే"అనుకుంటూ వాళ్ళ వెంట నడిచాను.

నలుగురం నాలుగువక్కల కూచున్నాం. బాబ్జీ "నేను కాయిన్స్ పేరుస్తా, చూడండి" అని మొదలుపెట్టాడు.

నేను రోజా, రఘుల నిద్దరినీ పరిశీలించి చూశాను. ఇద్దరి ముఖాల్లో చిరునవ్వులు నిండి ఉన్నాయి.

"ఏమర్రా, వర్షం వల్ల స్కూల్ ఎగిరిపోయిందే మేలు అన్నట్లు హాయిగా ఎంజాయ్ చేస్తున్నారే తప్ప, ఒక్క రోజు పాఠాలు చదవకుండా వేస్ట్ అయిపోయిందే అని కొంతయినా బాధ కలిగిందా మీకు?"

వాళ్ళిద్దరూ అయోమయంగా ముఖాలు చూసుకున్నారు. బాబ్జీ కాయిన్స్ పేరుస్తూ నా వయిపు తిరిగి చూడకుండానే, "బాధ కలిగితే వర్షం ఆగిపోతుందా డాడీ?" అన్నాడు.

అవును, నిజమే.బాధపడినా, తిట్టుకున్నా కోపం వచ్చినా, వర్షం కురవటం మానదు కదా. మిగతా పిల్లలిద్దరూ బాబ్జీవయిపు, మెచ్చుకోలుగా చూస్తున్నారు.

బాబ్జీ అడిగింది చాలా అమాయకమయిన ప్రశ్న! కానీ దానికి సమాధానం చెప్పబోతే ఎన్ని అర్థాలు స్ఫురిస్తున్నాయి ! ఈ లాజిక్ ముందు నేను తల వంచాల్సిందే !

తరవాత గంటసేపు అందరం రఘు జోకులు వింటూ, హాయిగా కారమ్స్ ఆడుతూ కూర్చుండిపోయాం.

బయట వర్షం ఇంకా కురుస్తూనే ఉంది !

